సాక్షి
అనకాపల్లి

మంగళవారం, 23, ఏప్రిల్, 2024



నేడు పోలమాంబ జాతర

విశాఖ: భక్తుల ఆరాధ్య దైవం శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మంగళవారం జరగనుంది.



పార్లమెంట్‌కు 5, అసెంబ్లీలకు 12

సోమవారం అనకాపల్లి పార్లమెంటుకు 5, జిల్లాలోని వివిధ అసెంబ్లీ స్థానాలకు 12 నామినేషన్లు దాఖలయ్యాయి. 8లో

గరిష్టం/కనిష్టం
39.5/26.5

వాతావరణం

మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త వి.గౌరి తెలిపారు.

సూపర్‌హిట్



కశింకోట మండలం చింతలపాలెంలో శనివారం జరిగిన బహిరంగ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం



సీఎం వైఎస్ జగన్ అభివాదం

జనమే జనం.. పోటెత్తిన అభిమాన ప్రవాహం.. రోడ్లకిరువైపులా జనం బారులు.. మహిళల హారతులు.. పూల వర్షాలతో కనీవినీ ఎరుగని అఖండ స్వాగతం.. ఉమ్మడి విశాఖ జిల్లాలో రెండు రోజులపాటు సాగిన సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో కనిపించిన దృశ్యాలివి.. సార్వత్రిక ఎన్నికల ముంగిట్లో బస్సుయాత్ర పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. అడుగడుగునా అశేష జనవాహిని నడుమ సాగిన బస్సుయాత్ర ప్రతిపక్ష పార్టీల గుండెల్లో వణుకు పుట్టించింది. సంక్షేమ రథసారధి.. దగ్గరి నుంచి చూడాలని.. వీలైతే మాట్లాడాలని.. ఒక్క ఫొటో తీసుకోవాలని ప్రజలు ఉత్సాహం చూపించగా.. ఆయనే స్వయంగా బస్సు దిగి ఆప్యాయంగా పలకరించడం.. 'నేను ఉన్నానంటూ' భరోసా కల్పించడంతో శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

సీఎం జగన్ బస్సుయాత్రతో వైఎస్సార్ సీపీలో జోష్

- మేమంతా సిద్ధం అంటూ నినదించిన ప్రజానీకం
- కార్యకర్తలు, నాయకుల్లో కొత్త ఉత్సాహం
- కార్యనిర్వాహక రాజధానికి ఓటేస్తామంటూ చాటిచెప్పిన జనం
- ప్రతి నియోజకవర్గంలోనూ స్వచ్ఛందంగా కదిలివచ్చిన ప్రజలు

సాక్షి, విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉమ్మడి విశాఖలో అడుగుపెట్టింది మొదలు ప్రజలు అదే ప్రేమాభిమానాలు కురిపించారు. జై జగన్ అంటూ నినదించారు. పేదల ప్రతినిధికి జేజేలు పలికారు. ఆయన మాట ఇచ్చాడంటే తప్పడంతే అని నమ్మిన ప్రజలు స్వచ్ఛందంగా జగనన్న చూసేందుకు తరలివచ్చారు. జగనన్న మాటకు.. బాటకు ప్రజలు విలువ ఇస్తున్నారు. ఆయన ఒక్క అడుగు వేస్తే.. లక్షలాది పాదాలు ఆయనను అనుసరించాయి. అందుకే మేమంతా సిద్ధం బస్సుయాత్ర జనజాతర తలపించింది. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.

అక్కున చేర్చుకున్న జనం

'ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. ఇక్కడే ప్రమాణస్వీకారం చేస్తా. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేస్తూ.. ఇక్కడి నుంచే పరిపాలన సాగిస్తానంటూ ఇటీవల జరిగిన విజన్ విశాఖ సదస్సులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.. అందుకే అన్నొస్తేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమని విశాఖ జనం విశ్వసించారు'.. మేము సిద్ధం యాత్రలో భాగంగా జనంతో మమేకమయ్యేందుకు విశాఖ చేరుకున్న వైఎస్ జగన్‌కు విశేష ఆదరణ లభించింది. 2019 ప్రజాసంకల్ప యాత్రలో ఎలాగైతే జనం అక్కున చేర్చుకున్నారో అంతకు మించిన అభిమానాన్ని ఉమ్మడి విశాఖ ప్రజలు మేమంతా సిద్ధం అంటూ చూపిస్తున్నారు.

సభలో స్పందన భేష్

బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 20న అనకాపల్లి జిల్లా చింతలపాలెంలో నిర్వహించిన సిద్ధం సభకు వార్ వన్‌సైడ్ అనే రీతిలో అనూహ్య స్పందన లభించింది. ముఖ్యంగా యువత, మహిళలు సీఎం వైఎస్ జగన్ మాటలకు కేరింతలు కొట్టారు. జగన్ వెంట మేమంటూ నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో కూటమి కుయుక్తులు, చంద్రబాబు చెబుతున్న అబద్ధాల గురించి జగన్ చెప్పిన మాటలు ప్రజల్లోకి సూటిగా వెళ్లడంతో టీడీపీ, జనసేన పార్టీల వైఖరిపై ప్రజల్లో ఒక క్లారిటీ తీసుకొచ్చారు.

జనమంతా జేజేలు

అనకాపల్లి, విశాఖ జిల్లాలో బస్సుయాత్రకు వచ్చిన ఆదరణతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం రెట్టింపైంది. ఈసారీ జెండా రెపరెపలాడేలా జనమంతా జేజేలు పలుకుతుండటంతో.. అటు అభ్యర్థులు, పార్టీ శ్రేణులు దూకుడు పెంచారు. ఇంటింటా ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ విజయ ఢంకా మోగబోతోందన్నది స్పష్టమైంది.

ప్రతిపక్షాల్లో వణుకు

జనమంతా జగన్‌వైపే ఉన్నారన్న స్పష్టత రావడంతో ప్రతిపక్షాల్లో వణుకు మొదలైంది. ప్రజలంతా స్వచ్ఛందంగా జగన్‌ను చూసేందుకు వచ్చిన విషయం తెలుసుకొని టీడీపీ, జనసేన నేతలు కలవరపడుతున్నారు. ఫ్యాన్ గాలికి తట్టుకొని నిలబడటం కష్టమేనన్న సంకేతాలు కనిపించడంతో ఏం చేయాలో పాలుపోక ఆపసోపాలు పడుతున్నారు. గెలుపు అవకాశాలు కనుచూపు మేరలో కూడా కనిపించకపోవడంతో ప్రజలను ఎలా ప్రసన్నం చేసుకోవాలన్నదానిపై పునరాలోచనలో పడేలా బస్సుయాత్ర జైత్రయాత్రలా సాగింది. ఉమ్మడి విశాఖలో మేమంతా సిద్ధం బస్సుయాత్ర కనీవినీ ఎరుగని రీతిలో సూపర్ హిట్ అవ్వడంతో ఫ్యాన్ స్పీడ్ మరింత పెరిగింది. అధినేత పర్యటనతో అనకాపల్లి, విశాఖ జిల్లాలోని అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

2023 77.74 | 2024 89.04

ప్రభుత్వ పాఠశాలలదే హవా

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు దుమ్మురేపాయి. కార్పొరేట్‌కు **దీటుగా ఫలితాలు** సాధించి వహ్వా అనిపించాయి. నాణ్యమైన ఉచిత విద్యనందించి **మార్కులు కొల్లగొట్టాయి.** జిల్లా మొత్తం మీద 89.04 శాతం ఉత్తీర్ణత రాగా, రాష్ట్రంలో 12వ **స్థానంలో నిలిచింది. గత** విద్యా సంవత్సరంలో 77.74 శాతం సాధించగా, ఈ ఏడాది గణ**నీయంగా ఉత్తీర్ణత** పెరగడం గమనార్హం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్య**కు అధిక ప్రాధాన్యమి**వ్వడంతో ఈ ఘనత సాధించగలిగాయి.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా



స్వాతికి స్వీట్లు తినిపిస్తున్న తల్లిదండ్రులు

తాను కష్టపడి చదువుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవుతానని.. పదో తరగతిలో 592 మార్కులు సాధించుకున్న పాయకరావుపేటకు చెందిన కోటిపల్లి సత్యధన స్వాతి చెప్పింది. పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకొని ఆమె ఈ ఘనత సాధించింది. ఆమె తండ్రి వీరబాబు వృత్తిరీత్యా తాపీమేస్త్రి, తల్లి గృహిణి కాగా, తమ కుమార్తె జిల్లా టాపర్‌గా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సివిల్స్ పరీక్షలకు వెళ్తా



శ్రీలేఖకు మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు

తాను సివిల్స్ పరీక్షలకు వెళ్తానని గట్టెం శ్రీలేఖ అన్నారు. పాయకరావుపేట మండలం గుంటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుని పదో తరగతి ఫలితాల్లో 591 మార్కులు సాధించానని ఆనందం వ్యక్తం చేసింది. ట్రిపుల్ ఐటీలో ఇంజినీర్ చదివి అనంతరం సివిల్స్ సాధించడమే ధ్యేయమన్నారు. ఆమె తండ్రి గంగబాబు వృత్తిరీత్యా టైల్స్ వ్యాపారి, తల్లి విజయలక్ష్మి గృహిణి. తమ కుమార్తె ప్రతిభకు వారు ముగ్ధులయ్యారు.



జె.లలిత భవాని (588- పాయకరావుపేట జెడ్పీ హైస్కూల్)



పల్లేల సాయి నాగ పావని (586 -ఎస్.నర్సాపురం జెడ్పీ హైస్కూల్)



కలిగెట్ల జయరాజ్ (585-కశింకోట మండలం నర్సింగపల్లి హైస్కూల్)



వి. వైశాలిదేవి (587 - నర్సీపట్నం ఏపీ మోడల్ స్కూల్)



వి యస్మిత (587-యలమంచిలి తులసీనగర్ జెడ్పీ హైస్కూల్)

- జిల్లాలో పదో తరగతిలో 89.04 శాతం ఉత్తీర్ణత
- సత్తా చాటిన బాలికలు

అనకాపల్లి: పదో తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు 89.04 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 21,169మంది కాగా 18,848మంది పాసయ్యారు. 10,820 మంది బాలురు పరీక్షలు రాయగా 9,384 మంది, 10,349 మంది బాలికలు పరీక్షలు రాయగా 9,464 మంది ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో వెంకటలక్ష్మమ్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14,725 మంది ప్రథమ శ్రేణి, 2,867 మంది ద్వితీయ శ్రేణి, 1,256 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. బాలురు ఉత్తీర్ణత శాతం 86.73 శాతం, బాలికలు ఉత్తీర్ణత శాతం 91.45 శాతంగా నమోదైంది. జిల్లా మొత్తం మీద 89.04 శాతం రాగా, రాష్ట్రంలో 12వ స్థానంలో జిల్లా నిలిచిందన్నారు. పాయకరావుపేట జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కోటిపల్లి సత్యధన స్వాతి 600 మార్కులకు గాను 592 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవగా, పాయకరావుపేట మండలంలో గుంటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని గట్టెం శ్రీలేఖ 590 మార్కులతో ద్వితీయ స్థానంలోను, పాయకరావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జాన లలిత భవాని, వాడచీపురుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి దూడ రఘు 588 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. గత విద్యా సంవత్సరంలో 77.74 శాతం సాధించగా, ఈ ఏడాది ఉత్తీర్ణత 89.04 శాతం పెరిగింది.

ఫలితాల్లో దుమ్ము రేపిన కేజీబీవీలు

నాతవరం: పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు(కేజీబీవీలు) దుమ్మురేపాయి. ఇవి 97 శాతం ఉత్తీర్ణత శాతం సాధించాయి. జిల్లాలో 20 కేజీబీవీల్లో 743 మంది పరీక్షలకు హాజరు కాగా, 608 మంది ప్రథమ శ్రేణి, 85 మంది ద్వితీయ శ్రేణి, 21 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థినులు 148 మంది ఉన్నారు. నాతవరం రాంబిల్లి, బుచ్చెయ్యపేట, సబ్బవరం, కె.కోటపాడు, కోటవురట్ల, రోలుగుంట కేజీబీవీల్లో శత శాతం పాసయ్యారు.

శతశాతం ఉత్తీర్ణత...

- అచ్యుతాపురం మండలం దోసూరు ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించింది. 24 మంది పరీక్షలు రాయగా, అందరూ పాసయ్యారు.
- మునగపాక మండలం తిమ్మరాజుపేట హైస్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. 24మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణులయ్యారు.
- అనకాపల్లి పట్టణంలో మహాత్మాగాంధీ జ్యోతిబాయి పూలే హైస్కూల్, రైల్వే స్టేషన్ రహదారి భీమునిగుమ్మం హైస్కూల్, మండలంలో మర్రిపాలెం జెడ్పీ హైస్కూల్ శత శాతం ఉత్తీర్ణత సాధించాయి.
- రోలుగుంట మండలం కొవ్వూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 14 మందికి మొత్తం ఉత్తీర్ణత అయ్యారు.
- దేవరాపల్లి మండలం కాశీపురం, ఎ. కొత్తపల్లి, కలిగొట్ల, ఎం.అలమండ, ముషిడిపల్లి హైస్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులయ్యారు.
- ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించింది. ఎస్.రాయవరం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.
- నర్సీపట్నం ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించింది.
- రావికమతం మండలం మరుపాక మోడల్ స్కూల్‌లో 94 మంది విద్యార్థులకు గానూ 94 మంది పాసయ్యారు.
- మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 69 మందికి 69 మంది, ఇదే మండలం జి. అగ్రహారం హైస్కూలు నుంచి 20 మందికి 20 మంది పాసయ్యారు.

అట్టహాసంగా ముత్యాల నాయుడు నామినేషన్



నామినేషన్‌కు ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



జిల్లా ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందిస్తున్న బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, మలసాల భరత్‌కుమార్

- మూడు సెట్ల దాఖలు చేసిన బూడి ముత్యాలనాయుడు
- తారువ నుంచి కలెక్టరేట్‌కు వరకు 45 కిలోమీటర్ల ర్యాలీ
- దారి పొడవునా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు
- ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

తుమ్మపాల: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు నామినేషన్ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. దేవరాపల్లి మండలం తారువ గ్రామం నుంచి ఆయన ఉదయం 11 గంటల సమయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. 45 కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో దారిపొడవునా పార్టీ శ్రేణులు, అభిమాను లు స్వాగతం పలుకుతూ సీఎం జగన్, ఎంపీ బూడి అంటూ నీరాజనాలు పలికారు. అనకాపల్లి పట్టణంలో ఎంపీ బీవీ సత్యవతి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి జాతీయ రహదారి మీదు గా శంకరంలో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. 1.45 నిమిషాలకు మూడు సెట్ల నామినేషన్ పత్రాలను అఫిడవిట్ రూపంలో జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టికి సమర్పించారు. నామినేషన్ వేసి బయటకు వచ్చిన బూడిని జిల్లాలో పలువురు నాయకులు సత్కరించి ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం మీడియాతో బూడి మాట్లాడుతూ.... మాడుగుల నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవడంతోపాటు వైఎస్సార్‌సీపీ కంచుకోటగా తయారు చేశామన్నారు. ఇప్పుడు మిగిలిన ప్రాంతాలను అదే విధంగా అభివృద్ధి చే యాలని ఆయా నియోజకవర్గాల ప్రజ లు, నాయకులు కోరుతున్నారన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలంటే, ఎంపీగా తనతోపాటు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

సీఎం.రమేష్‌కు ఢిల్లీ వీధులు బాగా తెలుసట....

టీడీపీ అధినేత చంద్రబాబు కడప నుంచి దిగుమతి చేసిన సీఎం.రమేష్‌కు ఢిల్లీలో అన్ని వీధులు తెలుసని, తనకు తెలియదని ఇటీవల చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎంపీగా గెలిచిన వ్యక్తికి తెలియాల్సింది ఢిల్లీ వీధులు కాదని, పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని వీధులు, గ్రామాలు తెలియాలన్నారు. ఈ ప్రాంత సమస్యలపై కనీస అవగాహన లేని రమేష్‌కు ఇక్కడ పనేంటన్నారు. సీఎం ఆశీస్సులు, ప్రజల దీవెనలతో ఎంపీగా గెలిచిన తర్వాత ఢిల్లీలో తనకు కేటాయించిన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్‌కు వెళ్తాను తప్ప ఢిల్లీ వీధుల్లో తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంత సమస్యలదె పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు.



బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా తారువ నుంచి బయలుదేరిన భారీ బైక్ ర్యాలీ

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి..



ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకుడు గుండుబోగుల శ్రీనివాస్

నర్సీపట్నం: జనసేన నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి గుండుబోగుల శ్రీనివాస్ సోమవారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇతను గతంలో జనసేన అనకాపల్లి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పనిచేశారు. జనసేనకు పట్టు ఉన్న నాయకుడైన శ్రీనివాస్ వైఎస్సార్‌సీపీలో చేరడంతో కూటమికి గట్టి ఎదురు దెబ్బతగిలింది. చేరిక కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల ఎర్రాపాత్రుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

నామినేషన్ల జోరు



నక్కపల్లిలో ఆర్వోకు నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, పక్కన సూర్యనారాయణ రాజు, చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ తదితరులు



మాడుగులలో ఆర్వో సత్యవాణికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ, పక్కన బూడి రమణమ్మ తదితరులు

క్లుప్తంగా

బూడి ముత్యాలనాయుడు ఆస్తులు రూ.7.43 కోట్లు

తుమ్మపాల: డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు స్థిర, చరాస్తులు రూ.7,43,92,295 ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో ముత్యాలనాయుడు పేరున రూ.1,96,43,683, ఆయన భార్య రమణమ్మ పేరుమీద రూ.1,07,48,612 స్థిరాస్తులున్నాయి. ఇద్దరి పేరున చరాస్తులు రూ.4,36,00,000 ఉన్నాయి. ఇద్దరి దగ్గర చెరో రూ.2 లక్షల నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు అప్పులు ముత్యాలనాయుడు పేరున రూ.1,00,03,308, రమణమ్మ పేరున రూ.77,15,763 లక్షలు ఉన్నట్లు తెలిపారు. మూడు కార్లు ఉన్నట్టు పేర్కొన్నారు.

మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ఆస్తులు రూ.4.88 కోట్లు

మాడుగుల: వైఎస్సార్ సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ సోమవారం నామినేషన్ వేశారు. తనకు స్థిర,చరాస్తులు రూ.4,88,78,000ఉన్నట్టు అఫిడివిట్‌లో పేర్కొన్నారు. వీటిలో చరాస్తులు 1,88,78,000 కాగా, స్థిరాస్తులు 3,00,00,000. బ్యాంకు రుణాలు రూ.1,45,59,000 ఉన్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం తన వద్ద రూ.2లక్షలనగదు ఉన్నట్టు తెలిపారు. ఒక కారు, ఒక ద్విచక్రవాహనం ఉన్నట్టు పేర్కొన్నారు. భర్తపేరుపై రూ.23 లక్షల ఆస్తులున్నట్టు ఆమె తెలిపారు. అనురాధపై ఎటువంటి కేసులు లేవు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జోగులు ఆస్తులు రూ.1.17 కోట్లు

నక్కపల్లి: వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ఆస్తులు రూ.1,17,41,994గా ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో స్థిరాస్తులు రూ. 44,75,000, చరాస్తులు రూ.72,66,994 ఉన్నాయి. ఉమ్మడి ఆస్తిలో రూ.60లక్షల విలువ చేసే ఇల్లు ఉంది. రుణాలు,అప్పులు లేవు. ఒక కారు ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆయన వద్ద రూ.10లక్షల నగదు ఉంది. కంబాల జోగులుపై ఎటువంటి కేసులు లేవు.

సూర్యప్రభ వాహనంపై అప్పన్న

సింహాచలం: సింహగిరిపై వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నాలుగోరోజు సోమవారం స్వామివారికి సూర్యప్రభ వాహనంపై తిరువీధి విశేషంగా జరిగింది. స్వామి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామితో పాటు శ్రీదేవి, భూదేవిలను అలంకరించి సూర్యప్రభ వాహనంపై అధిష్టంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధిని వైభవంగా నిర్వహించారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయం



ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నారాయుడుపాలెం, మూలపేటకు చెందిన జనసేన,టీడీపీ యూత్



ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న పల్లపు ఆనందపురం టీడీపీ,జనసేన కార్యకర్తలు

- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు
- టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక

మునగపాక: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం తథ్యమని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలు జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు, వైఎస్సార్‌సీపీ నేతలు లోటస్ రాజు, బొడ్డేడ లిల్లీ, కొయ్య శేషుల ఆధ్వర్యంలో మండలంలోని నారాయుడుపాలెం, మూలపేటకు చెందిన జనసేన,టీడీపీ యూత్ సభ్యులు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే రమణమూర్తిరాజు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. శరగడం సాయిరాం, ఆడారి బాస్కర్,ఆళ్ల శంకర్,బొడ్డేడ లక్ష్మణరావు,కాండ్రేగుల గణేష్‌తోపాటు మరో 30మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. పల్లపు ఆనందపురం వైఎస్సార్‌సీపీ నేతలు కర్రి మురళీమోహనరావు, కర్రి పెదబ్బాయి, పల్లెల సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో అదే పంచాయతీకి చెందిన ముత్యాలరాయుడు, మరిసా సన్యాసినాయుడు,గొంతిన రమణ, కంఠంరెడ్డి నాగేశ్వరరావు, కర్రి ఈశ్వరరావు,కర్రి సూరప్పారావు,ముత్యాల వెంకటేష్ తదితరులు జనసేన,టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సమక్షంలో చేరారు. తామంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని వారు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ పాల్గొన్నారు.

పార్లమెంట్‌కు ఐదుగురు, అసెంబ్లీ స్థానాలకు 12 మంది నామినేషన్లు

తుమ్మపాల: జిల్లాలో అనకాపల్లి లోక్‌సభ స్థానానికి ఐదుగురు, వివిధ అసెంబ్లీ స్థానాలకు 12 మంది అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్‌సీపీ నుంచి బూడి ముత్యాలనాయుడు మూడు సెట్లు, బీఎస్పీ నుంచి పలకా శ్రీరామమూర్తి, స్వతంత్ర అభ్యర్థులుగా వంకాయల రామచంద్రరావు, సిద్ధ లోవరాజు, ఎస్కే సఫీఉల్లా నామినేషన్లు వేసి అఫిడవిట్లు సమర్పించారు. చోడవరం అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ నుంచి కరణం ధర్మశ్రీ రెండు సెట్లు, మాడుగుల నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఈర్లె అనురాధ మూడు సెట్లు, బూడి రమణమ్మ, టీడీపీ నుంచి బండారు సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ నుంచి బొడ్డు బుచ్చిసత్య శ్రీనివాస్ రెండేసి సెట్లు, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ఒమ్మి వెంకటయాదవ్, యలమంచిలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎరిపల్లి కాసులు, పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కంబాల జోగులు మూడు సెట్లు, టీడీపీ నుంచి వంగలపూడి అనిత, జయభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా దొరలపాటి నాగేశ్వరరావు రెండు సెట్లు, నర్సీపట్నం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి చింత రాజేష్ రెండు సెట్ల నామినేషన్లను ఆయా రిటర్నింగ్ కేంద్రాల ఆర్వోలకు సమర్పించారు.

అయ్యన్నకు ఓటమి తప్పదు

- సీహెచ్.సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతిలో అయ్యన్నపాత్రుడికి ఓటమి తప్పదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా అన్నదమ్ముల వల్ల అయ్యన్న గ్రాఫ్ పెరిగిందని, ఇప్పుడు కొడుకు విజయ్ వల్ల గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని చెప్పారు. విజయ్‌కు చేతనైతే నాతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. మే 13లోపు విజయ్ ఫ్యామిలీ చరిత్ర బయటపెడతానన్నారు. గణేష్ గెలుపే కోరుకుంటున్నానని, అయ్యన్నపాత్రుడు ఓడించడమే తన లక్ష్యమని చెప్పారు.

ప్రగతి సారథికే ప్రజలు బ్రహ్మరథం

- కూటమి ఆశలు ఆవిరే..
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని మోదీతో ప్రకటన చేయిస్తారా..?
- సీఎం బస్సు యాత్రతో విశాఖ ఉప్పొంగింది
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

బీచ్‌రోడ్డు: సీఎం జగనన్న చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రతో విశాఖ ఉప్పొంగింది. సాగర ఘోషకు దీటుగా జనకెరటం తరలి రావడంతో విశాఖలో రెండు సముద్రాలు కనిపించాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.జనం తండోపతండాలుగా తరలి వచ్చి ప్రగతి సారథి జగనన్నకు తమ మద్దతు తెలియజేశారన్నారు.

ఫ్యాన్ గాలి జోరు

బస్సుయాత్రతోనే రాష్ట్రమంతా ఫ్యాన్ గాలి బలంగా వీస్తోందని తేటతెల్లమైందన్నారు. ఈ స్పీడ్ ముందు కూటమి కొట్టుకుపోవడం ఖాయమని ఆమె ఎద్దేవా చేశారు. 175కి 175 స్థానాల్లో వార్ వన్‌సైడ్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కంచెల్లో బాబు, పవన్ సభలు

మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని తేలడంతో తెలుగుదేశం, జనసేన నేతల్లో ఫ్రస్టేషన్ మొదలైందని ఆక్షేపించారు. దీంతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్నికల ప్రచార సభల్లో జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టమొచ్చినట్లు నోరుపారేసుకుంటున్నారని దుయ్యబట్టారు. పవన్ కల్యాణ్ మాట్లాడిన తీరు ,హావభావాలు చూస్తే ఎంతగా ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారో అర్థమవుతోందన్నారు. ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుని చంద్రబాబు, పవన్ మాట్లాడుతున్న పరిస్థితి చూస్తుంటే జాలేస్తుందని ఎద్దేవా చేశారు. అలాంటి మీరు జగనన్న పరదాల చాటున తిరుగుతున్నారని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఆ రెండింటిపై మోదీతో ప్రకటన చేయిస్తారా?

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు రాష్ట్రంపై నిజంగా ప్రేమ ఉంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని సవాల్ విసిరారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని ఎన్నికల ప్రచారంలోనే బీజేపీ పెద్దలతో చెప్పించాలని డిమాండ్ చేశారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూమి అప్పగించినా కేంద్రం పెండింగ్‌లో పెట్టిందని.. ఆ అంశంపై కూడా క్లారిటీ ఇప్పించి రాష్ట్ర అభివృద్ధిపై కూటమికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేయాలన్నారు.

చంద్రబాబు పెద్ద సైకో

చంద్రబాబు అంత సైకో రాష్ట్రంలో ఎవరూ లేరని ఆమె మండిపడ్డారు. ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయి తెలంగాణ నుంచి పారిపోయి వచ్చిన చంద్రబాబు బీరాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను వదిలేసిన బాబు కంటే పెద్ద సైకో ఎవరుంటారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఓట్లు అడిగే హక్కు ఒక్క జగనన్నకే ఉందన్నారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు అడుగడుగునా జగన్ మార్కు అభివృద్ధి కనిపిస్తోందన్నారు. రూ.740 కోట్లతో వంశధార నీటిని తీసుకొచ్చి ఉద్దానం కిడ్నీవ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రూ.200 కోట్లతో 200 పడకల కిడ్నీ ఆస్పత్రితో పాటు రీసెర్చ్ సెంటర్ కూడా నెలకొల్పారని చెప్పారు. శ్రీకాకుళంలో మూలపేట పోర్టు, భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఉత్తరాంధ్రలో 4 మెడికల్ కాలేజీలు, కురుపాంలో ఇంజినీరింగ్ కాలేజీ, విశాఖలో ఇన్‌ఆర్బిట్‌మాల్, ఇన్ఫోసిస్, అదానీ డేటాసెంటర్, రూ.6వేల కోట్లతో ఆరులేన్ల హైవే, టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుతో అడుగడుగునా అభివృద్ధి చూపించింది జగనన్నే అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామన్నారు. ప్రజలంతా జగనన్న పక్షాన ఉన్నారని సిద్ధం సభల ద్వారా నిరూపితమవుతోందన్నారు. ఈ దెబ్బతో కూటమి ఆశలు ఆవిరయ్యాయని ఆమె ఎద్దేవా చేశారు.

రైలు కింద పడి యువకుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

కశింకోట: మండలంలోని నరసింగబిల్లి–యలమంచిలి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు కింద పడి ఓ యువకుడు సోమవారం మృతి చెందినట్టు తుని రైల్వే ఎస్‌ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. మృతుని సెల్‌ఫోన్‌లో సమాచారం ఆధారంగా పల్లపు సోమవరం గ్రామానికి చెందిన తేటకాల దీపక్(20)గా గుర్తించామన్నారు. డిప్లమో చదివి టైల్స్ లేబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వ్యాన్ బోల్తాపడి యువకుడి మృతి



బొల్తాపడిన వ్యాన్



పవన్‌కుమార్ మృతదేహం

మాడుగుల రూరల్: మండలంలోని కొండయ్యపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోతనపూడి గ్రామానికి చెందిన వడ్డాది పవన్‌కుమార్(24) అనే యువకుడు మృతి చెందాడు. స్థానిక ఎస్‌ఐ పి.దామోదర్‌నాయుడు కథనం ప్రకారం వివరాలు... పోతనపూడిలో గల ఎం.వరహాలు బాబు టెంట్ హౌస్‌లో పవన్‌కుమార్ పనిచేస్తున్నాడు. రావికమతం మండలం పోన్నవోలులో ఆదివారం జరిగిన వివాహానికి టెంట్ హౌస్ నుంచి జనరేటర్, ఇతర సామగ్రిని తీసుకెళ్లారు. అక్కడ కార్యక్రమం పూర్తయిన తర్వాత సోమవారం ఉదయం సామగ్రి, లైటింగ్, జనరేటర్‌ను బొలేరో వాహనంలో పోన్నవోలు నుంచి పోతనపూడి తీసుకొస్తుండగా కొండయ్యపాలెం వద్ద వ్యాన్ అదుపుతప్పి పక్కనున్న పంటపొలాల్లో బోల్తాపడింది. వాహనం వెనుక భాగంలో కూర్చున్న పవన్‌కుమార్ మీద వాహనం, వాహనంలోని ఉన్న జనరేటర్ పడ్డాయి. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ దామోదర్ నాయుడు తెలిపారు. మృతదేహానికి అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఎస్‌ఐ చెప్పారు.

గోపాలపట్నంలో కారు దగ్ధం



మంటల్లో చిక్కుకున్న కారు

గోపాలపట్నం(విశాఖ): గోపాలపట్నం పెట్రోల్ బంక్ సమీపంలో ఓ కారులో మంటలు వ్యాపించాయి. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. గాజువాక నుంచి పెందుర్తి వెళుతుండగా గోపాలపట్నం పెట్రోల్ బంక్ దాటిన తరువాత బోనెట్ నుంచి మంటలు వ్యాపించాయి. మంటలు ఆపేందుకు కారు యజమాని సాయికుమార్ ప్రయత్నం విఫలమైంది. దీంతో పెట్రోల్ బంక్‌లో ఫైర్ ఎగ్జాస్టర్ ద్వారా మంటలను ఆపేందుకు యత్నించారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. కేవలం 15 నిమిషాల్లో కారు మొత్తం దగ్ధమైంది. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. పెందుర్తి జెఎన్ఎన్ఆర్ఎమ్ కాలనీలో నివాసముంటున్న సాయికుమార్ తన కారును ఏడాది కాలంగా హెచ్‌పీసీఎల్‌కు ఎంగేజ్‌కు పెట్టాడు. కాలపరిమితి తీరడంతో మూడు రోజుల క్రితం కారును తీసుకొస్తుండగా మరమ్మతులకు గురైంది. ఆ ప్రాంతంలో ఉన్న మెకానిక్ షెడ్‌లో మరమ్మతులు పూర్తి కావడంతో సోమవారం కారు తీసుకొస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

కశింకోట: మండలంలోని విసన్నపేట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కూలీ దుర్మరణం చెందాడు. సీఐ వినోద్‌బాబు అందించిన వివరాల ప్రకారం..యలమంచిలిలోని చిన్న గొల్లలపాలెంకు చెందిన ముచ్చల సన్యాసినాయుడు (45) బయ్యవరం నుంచి విసన్నపేటకు బైక్‌పై వెళుతుండగా అదుపు కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సన్యాసినాయుడు ఎక్కడ పని ఉంటే అక్కడకు వెళ్లి కూలి చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఎప్పటిలాగే కూలి పనికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలోమృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు సీఐ తెలిపారు.

ఆధునిక వ్యవసాయ విధానంతో మెరుగైన ఫలితాలు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రశాంతి. చిత్రంలో విస్తరణ సంచాలకులు డాక్టర్ నాయక్

మహారాణిపేట : అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ విధానాలను ఉపయోగించుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు ఎల్. ప్రశాంతి అన్నారు. ఉత్తర కోస్తా మండల పరిశోధన విస్తరణ సలహా మండలి సమావేశం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఉత్తర కోస్తా మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లితో పాటు నాలుగు వ్యవసాయ పరిశోధనా స్థానాలు, నాలుగు విస్తరణ కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పి.వి.కె. జగన్నాథరావు ఉత్తర కోస్తా మండలంలో 2023– 24 సంవత్సరంలో జరిగిన పరిశోధన, విస్తరణ ప్రగతి గురించి వివరించారు. విస్తరణ సంచాలకులు కె.ఎస్.ఎస్. నాయక్ మాట్లాడుతూ ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రాలు డ్రోన్ టెక్నాలజీ, మైక్రో ఇరిగేషన్ అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రతినిధి బాలునాయక్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అందజేసే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ కార్యక్రమం మంగళవారం కూడా కొనసాగుతుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ పీవీకే జగన్నాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఎఫ్ ఆర్ఏ డైరెక్టర్ డాక్టర్ జో కిజకుడన్, ఉత్తర కోస్తా మండలంలోని వ్యవసాయ శాఖ డీఏవోలు, ఉద్యానవన శాఖ అధికారులు, నాబార్డ్ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఆత్మ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బండారుకు కారు లేదట

- అతని పేరు మీద రూ.21.26 కోట్ల స్థిర, చరాస్తులు
- సతీమణికి రూ.6.03 కోట్ల ఆస్తులు

విశాఖ సిటీ: మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి కారు లేదట. కానీ రూ.21.26 కోట్లు స్థిర, చరాస్తులు ఉన్నాయి. అతని సతీమణి మాధవీలత మరో రూ.6.03 కోట్లు ఆస్తులు కూడబెట్టారు. ఈ మేరకు బండారు సోమవారం సమర్పించిన నామినేషన్ అఫిడవిట్‌లో ఆస్తులు వివరాలను పొందుపర్చారు. రూ.కోట్లలో స్థిర, చరాస్తులు చూపించినప్పటికీ.. ఆదాయ పన్ను చెల్లించకపోవడం గమనార్హం. అలాగే బండారుపై ఆరు క్రిమినల్, ఒక సాధారణ కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

- బండారు చేతిలో కేవలం రూ.50 వేలు మాత్రమే నగదు ఉందట. అతనికి ఉన్న రెండు బ్యాంక్ ఖాతాల్లో రూ.3,69,818 నగదు డిపాజిట్లు ఉన్నాయి. అతని సతీమణి వద్ద కేవలం రూ.30 వేలు మాత్రమే ఉండగా.. ఎటువంటి బ్యాంక్ ఖాతాలు లేనట్లు చూపించడం గమనార్హం.
- బండారు పేరు మీద రూ.4 లక్షలు, అతని భార్యకు రూ.15 లక్షలు విలువైన రెండు ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయి.
- మాజీ మంత్రికి ఎటువంటి వాహనం లేనప్పటికీ.. అతని భార్యకు మాత్రం కేవలం రూ.లక్ష విలువ చేసే మహీంద్రా బొలేరో వాహనం ఉంది.
- బండారుకు రూ.1.2 లక్షలు విలులైన 20 గ్రాముల బంగారం ఉండగా.. అతని భార్యకు రూ.6 లక్షలు విలువ చేసే రూ.100 గ్రాముల బంగారం ఉంది.
- మొత్తంగా బండారు చరాస్తులు రూ.9.39,819, ఆయన భార్యకు రూ.22.3 లక్షలు చరాస్తులు ఉన్నాయి.

భారీగా భూములు..

- బండారు సత్యనారాయణ భారీగా భూములు కూడబెట్టారు.
- పరవాడలో 5.26 ఎకరాలు, ఇ–బోనంగిలో 1.8 ఎకరాలు, రావాడలో 19.42 ఎకరాలు, తాడిలో 5.62 ఎకరాలు, బోనంగిలో 9.09 ఎకరాలు, స్వయంభువరంలో 4.8 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. అలాగే ఆయన సతీమణికి కలపాకలో 85 సెంట్లు, తాడిలో 5.62 ఎకరాలు, బోనంగిలో 9.09 ఎకరాలు, నునపర్తిలో 2.76 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి.
- బండారుకు వ్యవసాయేతర, కమర్షియల్ ఆస్తులు లేవు. రెండు ఫ్లాట్లు ఉన్నాయి. అతని భార్యకు దేశపాత్రునిపాలెంలో 504 చదరపు గజాల వ్యవసాయేతర భూమి ఉంది.
- మొత్తంగా బండారుకు రూ.21,17,49,000, అతని భార్యకు రూ.5,81,67,000 స్థిరాస్తులు ఉన్నాయి.
- బండారు సత్యనారాయణమూర్తికి ఎటువంటి అప్పులు గానీ, రుణాలు గానీ లేవు.

నోటి దురదతో ఏడు కేసులు

- బండారు నోటి దురదతో ఆరు క్రిమినల్, ఒక సాధారణ కేసు నమోదయ్యాయి.
- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని దూషించడం, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజాను పరుష పదజాలంతో విమర్శలు చేయడంతో రెండు కేసులు, పినగాడి గ్రామంలో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను తొలగిస్తున్న సమయంలో తహసీల్దార్, వీఆర్వోలను అడ్డుకోవడం, సబ్బవరంలో జరిగిన బహిరంగ సభలో దళితులను దూషించడం, ఇలా కేసులు ఉన్నాయి.

జనసేనకు షాక్

- యలమంచిలిలో తిరుగుబాటు అభ్యర్థిగా ఎరిపిల్లి కిరణ్



జనసేన పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఎరిపిల్లి కాసులు (కిరణ్)

యలమంచిలి: జనసేన పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా మత్స్యకార జాతీయ సంఘం ఉపాధ్యక్షుడు ఎరిపిల్లి కాసులు (కిరణ్) సోమవారం యలమంచిలిలో నామినేషన్ వేశారు. అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామానికి చెందిన ఎరిపిల్లి కాసులు జనసేనలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌తో పోటీ పడడం పార్టీలో కలకలం సృష్టించింది. నామినేషన్ వేశాక ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుందరపు విజయ్‌కుమార్ మోసగాడని, పవన్ కల్యాణ్‌కి మాయమాటలు చెప్పి టికెట్ తెచ్చుకున్నాడని, అందరికీ టోకరా కొడతాడని అన్నారు. విజయ్‌కుమార్ అవినీతి అక్రమాలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో తనపై విజయ్‌కుమార్ అనుచరులు హత్యాయత్నం చేశారని చెప్పారు. విజయ్‌కుమార్‌లాంటి చీడపురుగులు సమాజానికి ప్రమాదమని, మత్స్యకార బిడ్డ అని చూడకుండా జాత్యహంకారం చూపిస్తూ తనపై దాడి చేయించాడని, అట్లాంటి వ్యక్తి ఎమ్మెల్యే కాకుండా జనసేన పార్టీ నుంచి తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యంపై గట్టి నిఘా పెట్టండి

- అడిషనల్ ఎస్పీ, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో
- జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్
- సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న బి.విజయభాస్కర్

అనకాపల్లి : సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో అక్రమ మద్యం పంపిణీ నిర్మూలనకు దిగువస్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎడిషనల్ ఎస్పీ, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, జిల్లా స్థాయి అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

జిల్లాలో ఎక్కడికక్కడ మద్యం పంపిణీని అరికట్టడానికి అధికారులతో పాటు దిగువ స్థాయి సిబ్బంది తనిఖీలను నిర్వహించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై దృష్టి సారించాలని, ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే మద్యంపై నిఘా పెట్టాలని సూచించారు. అలాగే మద్యం డిపో నుంచి ప్రభుత్వ బార్‌లకు సరఫరా అయ్యే మద్యం నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు ఈఎస్, ఎస్.శ్రీజయ సింహ చౌదరి, ఏఈ ఎస్.డి.శైలజారాణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీదేవి పాల్గొన్నారు.

బెల్లం వర్తకులు, కొలగార్ల చర్చలు విఫలం



వర్తకులతో మాట్లాడుతున్న మార్కెట్ శాఖ అధికారులు

అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్‌లో కొలగార్లకు, వర్తకులకు మధ్య ఈనెల 18వ తేదీ నుంచి జరుగుతున్న చర్చలు సోమవారం విఫలమయ్యాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ జిల్లా అధికారి రవి కిరణ్, డిప్యూటీ డైరెక్టర్ వీరన్న, మార్కెట్ యార్డు కార్యదర్శి శకుంతల మాట్లాడుతూ కొలగార్లు, వర్తకులతో వేరువేరుగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వర్తకులు రోజువారీ కూలి చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారన్నారు. శ్రీరామ నవమి తరువాత నుంచి మార్కెట్‌కు బెల్లం దిమ్మల రాక తగ్గుముఖం పట్టిందని, రోజుకు వెయ్యి దిమ్మల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. 25 సంవత్సరాలుగా మార్కెట్‌లో ఒకే విధంగా వర్తకులు, కొలగార్లకు మధ్య లావాదేవీలు జరుగుతున్నాయని ఒక్కసారిగా మార్పులు రావడం వల్ల కొద్దిగా ఇబ్బంది కలుగుతుందని వర్తకులు తెలిపినట్టు పేర్కొన్నారు. కొలగార్లు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈమేరకు మరోసారి వర్తకులు, కొలగార్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కుమార్‌కు బీఫారం



వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా బీఫారం అందుకుంటున్న మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి : వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు ఆదివారం విశాఖలో వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్,రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి బీఫారమ్ అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉధృతం చేయాలన్నారు. అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

నేడు వరాహ లక్ష్మీనృసింహ స్వామికి చందనాలంకరణ

అనకాపల్లి: స్థానిక గవరపాలెం కొబ్బరితోటలో గల శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో స్వామికి మంగళవారం తెల్లవారుజామున చందన అలంకరణ, జరుగుతుందని ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు శ్రీలక్ష్మీ ఆండాళ్ అమ్మవారికి పంచామృతాభిషేకాలు, సాయంత్రం 6.30 గంటలకు దీపాలంకరణ సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



విద్యుత్ శాఖ ఈఈ రామకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీఈపీడీసీఎల్ మీటర్ రీడింగ్ కార్మికులు

అనకాపల్లి: విద్యుత్‌శాఖలో ఎస్కా(కాంట్రాక్ట్)ద్వారా వేతనాలు పొందుతున్న విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక గవరపాలెం విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఈఈ ఎస్.రామకృష్ణకు ఆ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని, వేతనాలుపెంచాలని, పని ఒత్తిడి భారం తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు సీహెచ్. చలపతిరావు, పి.రామారావు, బి.వి.కె.రవి, కె.శ్రీనివాసరావు, పి.బాలకృష్ణ, వి.రమేష్ బాబు, తాతాజీ, సత్యనారాయణ,కొండలరావు పాల్గొన్నారు.

అనకాపల్లి సినిమాలు

మార్కెట్ మహాలక్ష్మి	: రాజా
పారిజాత పర్వం	: సత్యనారాయణస్క్రీన్-1
టెనెంట్	: సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	: షిర్డీసాయి
ఫ్యామిలీ స్టార్	: పర్తిసాయి
మంజుమ్మల్ బోయ్స్	: వెంకటేశ్వర
గుంటూరు కారం (2 షోలు)	: శ్రీసత్య
హ్యాపీడేస్(2 షోలు)	: శ్రీసత్య
డీజే టిల్లు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 69 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-10 యూనిట్లు, బి పాజిటివ్-21 యూనిట్లు, ఒ పాజిటివ్-37 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సోమవారం 415 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 320 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు దీటుగా ప్రతిభచూపారు. అత్యధిక మార్కులు సాధించి ఔరా అనిపించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే .. నాడు- నేడు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యున్నత ప్రమాణాలతో బోధనకు ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం కూడా గణనీయంగా పెరిగింది.



జీవీఎంసీ పెద్ద హైస్కూల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న హైస్కూల్ హెచ్‌ఎం. బ్రహ్మాజీ

సర్కార్ స్కూళ్లు సూపర్

- 'పది'లో అద్భుత ఫలితాలు
- 'కార్పొరేట్'కు దీటుగా రాణించిన విద్యార్థులు
- 'నాడు–నేడు'తో స్పష్టమైన మార్పు
- తల్లిదండ్రుల హర్షాతిరేకాలు



కె.బాలాజి(567)



పి.రామచరణ్(565)

జీవీఎంసీ పెద్ద హైస్కూల్



ఎ. శివ (584)

తేగాడ ఆదర్శ పాఠశాల

అనకాపల్లి: టెన్త్ పరీక్షల ఫలితాల్లో అనకాపల్లి పట్టణం, మండలంలో ఎక్కువ మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1,463 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయగా 1,278(87.35 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలుర 651 మంది, బాలికలు 625 మంది ఉన్నారు. 500 మార్కులు పైబడిన విద్యార్థులు 210 మంది, 224 మంది ద్వితీయ శ్రేణి, 93 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.

- పట్టణం, మండలంలో 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో అనకాపల్లి పట్టణంలో మహాత్మాగాంధీ జ్యోతిబాయి పూలే హైస్కూల్, రైల్వేస్టేషన్ రహదారిలోని భీమునిగుమ్మం హైస్కూల్, మండలంలో మర్రిపాలెం జెడ్పీ హైస్కూల్ శత శాతం ఉత్తీర్ణత సాధించాయి.
- గవరపాలెం మహాత్మాగాంధీ జ్యోతిబాయి పూలే పాఠశాల నుంచి 60 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులైనట్టు పాఠశాల హెచ్‌ఎం డి.వెంకటేశ్వరులు, స్కూల్ కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.
- జీవీఎంసీ మెయిన్‌రోడ్డు పెద్దహైస్కూల్‌లో 90మంది విద్యార్థులకు గాను 64మంది ఉత్తీర్ణత సాధించారు. 500 మార్కులు పైబడి విద్యార్థులు 9మంది ఉన్నారు. ప్రథమ స్థానంలో 45మంది, ద్వితీయ స్థానంలో 11మంది, తృతీయ స్థానంలో 8 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.బాలాజీ 567 మార్కులతో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలోను, పి.రామచరణ్ తేజ 565మార్కులతో ద్వితీయస్థానంలో , ఎం.భాస్కర్ 527 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు.

కశింకోట మండలంలో బాలురు టాప్

కశింకోట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ పరీక్షల ఫలితాల్లో ఈసారి ఎక్కువ మంది బాలురు టాపర్లుగా నిలిచారు. గత ఏడాది బాలికలు రాణించగా, ఈ ఏడాది బాలురు ప్రతిభ చూపారు. 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నరసింగబిల్లి జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి అత్యధిక మార్కులు సాధించగా, ఉత్తీర్ణత శాతంలో ఏపీ ఆదర్శ పాఠశాల మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాయి. మండల విద్యా శాఖ అధికారి కె.ఎస్.ఎన్. మూర్తి అందించిన వివరాల ప్రకారం..

మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కాగా, మిగిలినవి గురుకుల, ఆదర్శ, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు. వీటి నుంచి 890 మంది విద్యార్థులు గత నెలలో నిర్వహించిన టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 751 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 456 మంది బాలికలు, 295 మంది బాలురు ఉన్నారు. మండలంలో మొత్తం మీద 84 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు.

- నరసింగబిల్లి హైస్కూలు విద్యార్థి కలిగెట్ల జయరాజ్ 585 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ స్కూలు నుంచి 105 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 93 మంది ఉత్తీర్ణులై 89 శాతం సాధించారు.
- తేగాడ ఏపీ ఆదర్శ పాఠశాల నుంచి 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 92 మంది ఉత్తీర్ణులయ్యారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎ.శివ 584 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం, స్కూలులో ప్రథమ స్థానంలో నిలిచాడు. శరగడం వింధ్య, సోమాజు రోష్ని 581 మార్కులు, తమ్మాన భవ్య 575 మార్కులు సాధించారు. ఇదే స్కూలు నుంచి మండలంలోనే 29 మంది విద్యార్థులు అత్యధికంగా 500 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం విశేషం.
- తాళ్లపాలెం హైస్కూలు నుంచి 80 మంది పరీక్షలు రాయగా, 71 మంది ఉత్తీర్ణులయ్యారు. 89 శాతం ఉత్తీర్ణత లభించింది. వై. రేవంత్ దుర్గా అభిరామ్ 583 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానం పొందాడు.
- కశింకోటలోని డీపీఎన్ జెడ్పీ హైస్కూలులో 98 మంది పరీక్షలు రాయగా, 71 మంది ఉత్తీర్ణులయ్యారు. 72 శాతం ఉత్తీర్ణత లభించింది. ఆళ్ల యశ్వంత్ 550 మార్కులతో ప్రథమ, కంఠంరెడ్డి పద్మదీప్తి 547 మార్కులతో ద్వితీయ, బాల గోపాల్ 516 మార్కులతో తృతీయ స్థానాల్లో స్కూలులో నిలిచారు. బాలికల హైస్కూలులో 124 మంది పరీక్షలు రాయగా, 111 మంది ఉత్తీర్ణులయ్యారు. 90 శాతం ఉత్తీర్ణత పొందారు. 569 మార్కులతో వేగి తనుశ్రీ స్కూలుకి ప్రథమ స్థానం, 567 మార్కులతో కె.కుసుమ ద్వితీయ స్థానంలో నిలిచారు. వెదురుపర్తి హైస్కూలు నుంచి 26 మంది పరీక్షలు రాయగా, 23 మంది ఉత్తీర్ణులయ్యారు. 85 శాతం ఉత్తీర్ణత పొందారు. 558 మార్కులతో బొండా భార్గవి స్కూలుకి ప్రథమ స్థానంలో నిలిచారు.
- బయ్యవరం హైస్కూలులో 55 మంది పరీక్షలు రాయగా, 46 మంది ఉత్తీర్ణులయ్యారు. 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. జె.కిషోర్ 516 మార్కులతో స్కూలుకి ప్రథమ స్థానంలో నిలిచాడు.
- కొత్తపల్లి హైస్కూలు నుంచి 77 మంది పరీక్షలు రాయగా, 40 మంది ఉత్తీర్ణులయ్యారు. 52 శాతం అత్యల్ప ఉత్తీర్ణత లభించింది. ఎస్.తేజస్విని 516 మార్కులతో స్కూలుకి ప్రథమ స్థానం పొందింది.
- ఎ.ఎస్.పేట హైస్కూలు నుంచి 16 మంది పరీక్షలు రాయగా, 13 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత పొందారు. 501 మార్కులతో ఎం.దివ్య స్కూలుకి ప్రథమ స్థానంలో నిలించింది.
- కన్నూరుపాలెం హైస్కూలు నుంచి 69 మంది పరీక్షలు రాయగా, 60 మంది ఉత్తీర్ణులయ్యారు. 87 శాతం ఉత్తీర్ణత లభించింది. 550 మార్కులతో ఆర్.తులసీ స్కూలుకి ప్రథమ స్థానంలో నిలిచింది.
- జమాదులపాలెం హైస్కూలు నుంచి 27 మంది పరీక్షలు రాయగా, 25 మంది ఉత్తీర్ణులయ్యారు. 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. 561 మార్కులతో జి.శివకృష్ణసాయి కొండయ్య స్కూలుకి ప్రథమంగా నిలిచాడు.
- తేగాడలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 40 మంది బాలికలు పరీక్షలు రాయగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. 93 శాతం ఉత్తీర్ణత లభించింది. గొలగాని రమ్య 547 మార్కులతో ప్రథమ, డి.అంజలి 532 మార్కులతో ద్వితీయ, సౌజన్య ప్రియ 530 మార్కులతో తృతీయ స్థానంలోను నిలిచారు.
- తాళ్లపాలెంలోని ఏపీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలకల గురుకుల పాఠశాల నుంచి 79 మంది పరీక్షలు రాయగా, 70 మంది ఉత్తీర్ణులయ్యారు. 89 శాతం ఉత్తీర్ణత లభించింది.

కశింకోట: కశింకోటలోని వివేకానంద స్కూలు విద్యార్థులు టెన్త్ పరీక్షల్లో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. వై.నందిని(592) ప్రథమ, జి.త్రిలేషా(591) ద్వితీయ, వై.తేజా అనిరుద్ (586) తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని స్కూలు కరస్పాండెంట్ మళ్ల జగదీష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

- స్థానిక సెయింట్ జాన్స్ స్కూలులో స్నేహిత్‌రాయ్(577) ప్రథమ, ఎస్.ఎస్. వెంకట వినయ్(573) ద్వితీయ, జి.ప్రశాంత్(553), పి.నేహ(553) తృతీయ స్థానాల్లో నిలిచినట్లు స్కూలు డైరెక్టర్ బత్తుల అనూరాధ తెలిపారు.
- తాళ్లపాలెం గాయత్రీ స్కూలులో జి.పవన్(582), కె. పవన్‌కల్యాణ్ (582) ప్రథమ, వై.కిషోర్(566) ద్వితీయ స్థానాల్లో ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంటు బి.రామ్‌కుమార్ తెలిపారు.

అనకాపల్లి మండలంలో పాఠశాలల వారీగా అధిక మార్కులు సాధించిన విద్యార్థులు

స్కూల్	విద్యార్థిపేరు	మార్కులు	కొండుపాలెం	జి.గౌతమ్	521
దిబ్బపాలెం	పి. దేవీప్యా	559	టి.ఆర్. కాలనీ	పి.రోహిణి	516
మామిడిపాలెం	బి.మౌనిక	536	జీవీఎంసీ మెయిన్	కె.బాలాజీ	567
కూండ్రం	ఎస్.ఎల్.దేవి	549	టౌన్ గరల్స్	కె.సంజన	588
సీహెచ్‌ఎన్ అగ్రహారం	ఐ.యామిని	523	గవరపాలెం	డి.మోహన్‌కుమార్	569
కె.కొప్పాక	వినయ్‌కుమార్	570	గవరపాలెం గరల్స్	ఎం.సత్యవాణి	572
సీతానగరం	ఆర్.జహ్నవి	525	గాంధీనగరం	ఎం.వరుణ్‌సందేశ్	577
మార్టూరు	పి.వై. నందిని	516	భీమునిగుమ్మం	ఎం.కేశవి	537
తుమ్మపాల	యు.ఎస్.వి. సుష్మిత	556	ఎ.ఎం.ఎఎ	కె.దీపిక	574
మర్రిపాలెం	కె.సుష్మిత	527	మహాత్మాగాంధీ	పి.మౌళి	573

అభినందనలు



నరసింగబిల్లి హైస్కూలులో టెన్త్ టాపర్ కలిగెట్ల జయరాజ్‌తోపాటు ఇతర విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం సునీత

కశింకోట: నరసింగబిల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో అత్యధిక మార్కులు సాధించి కశింకోట మండలంలో టాపర్‌గా నిలిచిన నూతలగుంటపాలెం గ్రామానికి కలిగొట్ల జయరాజ్ (585), ద్వితీయ స్థానం పొందిన కె. యశ్వంత్ మణికంఠ(572), తృతీయ స్థానం ఎఎల్ లహరి(566)తో పాటు 500 మార్కులు దాటిన 12 మంది విద్యార్థులను హెచ్‌ఎం బి.సునీత, నూతలగుంటపాలెం సర్పంచ్ కలిగెట్ల నూకరత్నం, వైఎస్సార్ సీపీ నాయకుడుకలిగెట్ల నాయుడు తదితరులు అభినందించారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరునవుతా

ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడం తన కల అని చెప్పాడు. ట్రిపుల్ ఐటీలో సీటు వస్తే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలని ఆశిస్తున్నట్టు చెప్పాడు. జయరాజ్ తల్లిదండ్రులు నాగమణి, శ్రీనులు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



లక్ష్మీదేవిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జాజుల రమేష్



గవరపాలెం రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వద్ద ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్యరాంబాబు, నివేదిత

అనకాపల్లి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు సోమవారం జోరుగా ప్రచారం చేశారు. లక్ష్మీదేవి పేటలో 83వ వార్డు ఇన్‌చార్జి జాజుల రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు యల్లపు నానాజీ, పాము సన్నిబాబు, రేబాక స్వామి, కొమ్మన శంకర్, రాయవరపు జోగిరాజు, బుద్ద పెంటారావు, మొల్లేటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

80వ వార్డు పరిధిలో....

స్థానిక గవరపాలెం 80వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వద్ద ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ సతీమణి నివేదిత నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి: స్థానిక లక్ష్మీదేవిపేట, కశింకోట విద్యుత్ ఫీడర్ల పరిధిలో జంగిల్ క్లియరెన్స్ నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆశాఖ ఈఈ కె.రాజశేఖర్, డీ1 సెక్షన్ ఏఈ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ పూడిమడక జాతీయ రహదారి జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారి, నెహ్రూచౌక్, శారదాకాలనీ, న్యూబర్మా కాలనీ, నర్సింగరావుపేట, ఎన్టీఆర్ క్రీడామైదానం రహదారి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు వారు పేర్కొన్నారు.

గంగాలమ్మతల్లి గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు

మునగపాక : మూలపేటలో నిర్మిస్తున్న గంగాలమ్మతల్లి గుడి నిర్మాణంలో భాగంగా సోమ వారం గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు పనులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మునగపాకకు చెందిన దొడ్డి స్వర్గీయ దొడ్డి అప్పారావు, చినతల్లి కుమారులు గణేష్, రమణ, గోవిందరావు కుటుంబ సభ్యులు రూ.60వేలతో ముఖద్వారానికి అయ్యే ఖర్చును భరించారు. ఈ మేరకు ప్రత్యేక పూజల నడుమ ముఖద్వారం ఏర్పాటు పనులు ఆలయ నిర్వాహకుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

నాడు-నేడుతో మారిన బడుల రూపురేఖలు

- పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ

అనకాపల్లి: నాడు-నేడులో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారాయని జీవీఎంసీ పెద్ద హైస్కూల్ 1981-82 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎ.ఎస్.రామకృష్ణ తెలిపారు. హైస్కూల్ గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు ఫర్నిచర్ అందజేశారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాఠశాలలను చాలా బాగా తీర్చిదిద్దిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నతశిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులు వాటి అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎ.రవీంద్రనాథ్, బి.లలితాశంకర్, ఎ.శ్రీనివాసరావు, ఎస్.వి.గోవిందరావు, ఈ.రాధాకృష్ణ, జి.శ్రీరామ్మూర్తి, డి.కె.శర్మ, టి.వి.కె.ఎస్.రామయ్య, జె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



పెద్ద హైస్కూల్‌లో గ్రంథాలయానికి ఫర్నిచర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఉరకలెత్తిన ఉత్సాహం

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు నామినేషన్‌కు భారీగా హాజరు
- భారీ బైక్ ర్యాలీతో వెళ్లిన ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కుమార్



పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరుతున్న మలసాల భరత్‌కుమార్, ఎంపీ సత్యవతి



బైక్ ర్యాలీగా వెళుతున్ననాయకులు, కార్యకర్తలు



నామినేషన్ కార్యక్రమానికి వెళుతున్న అభిమానులు, నాయకులు

అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసింది. జై జగన్ నినాదాలతో రహదారులు మార్మోగాయి. ఉపముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీఎత్తున హాజరయ్యారు. స్థానిక రింగు రోడ్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దేవరాపల్లి మండలం తారువా నుంచి బైక్‌లు, కార్లతో ర్యాలీగా బయలుదేరిన ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి పట్టణానికి చేరుకున్నారు. పట్టణంలోని రింగురోడ్డు నుంచి ప్రారంభించిన బైక్ ర్యాలీతో ఎంపీ బీవీ సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌లు రైల్వేస్టేషన్, విజయరామరాజుపేట రైల్వే అండర్‌బ్రిడ్జి, నెహ్రూచౌక్, వేల్పులవీధి జంక్షన్, పెరుగుబజార్ జంక్షన్, సుంకరమెట్ట జంక్షన్ మీదుగా మండలంలో శంకరం గ్రామం నుంచి కలెక్టర్‌కు చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో సీఎం అందించారని చెప్పారు. ఎంపీ బి.వి. సత్యవతి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం సకాలంలో అందించాలని మెడికల్ కళాశాలల నిర్మిస్తున్నారని చెప్పారు. మరో ఏడాదిలో 60 శాతం కళాశాలలు పూర్తయి, వైద్యసేవలందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బి.వరాహసత్యవతి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి జోషఫ్, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనర్సింహ, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, పట్టణ మహిళ సంఘ అధ్యక్షురాలు ఎ.వి. రత్నకుమారి, దేవాలయాల చైర్మన్లు కొణతాల మురళీకృష్ణ, కె.ఎం.నాయుడు, ఆళ్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీనాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కశింకోట నుంచి బైక్ ర్యాలీగా తరలి వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

కశింకోట నుంచి...

కశింకోట: వైఎస్సార్ సీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు నామినేషన్ కార్యక్రమానికి కశింకోట నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు బైక్ ర్యాలీగా వెళ్లారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, గృహ సారథులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు. ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, పార్టీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్,పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో కూడా పార్టీ శ్రేణులు బైకులు, కార్లపై ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి అధికంగా తరలి వెళ్లారు.